# గాంధీజీ అంతేవాసి ప్రభాకర్‌జీ

రచన

రావినూతల శ్రీరాములు

ఎమెస్కో

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అనంతపురం విశిష్టత | 13 |
| 2. | బాల్యం – విద్యాభ్యాసం | 14 |
| 3. | ఆంధ్ర జాతీయ కళాశాలలో | 16 |
| 4. | మగన్ వాడిలో శిక్షణ | 20 |
| 5. | సాధువుగా పరిమాణం చెందిన పాపకర్ముడు | 21 |
| 6. | అంతా గాంధీమయం | 22 |
| 7. | నెహ్రూ అభిమానం చూరగొన్న ప్రభాకర్‌జీ | 23 |
| 8. | ప్రార్థనా సమావేశాల నిర్వహణ | 25 |
| 9. | రాజలింగంకు రక్షణ కల్పించిన ప్రభాకర్‌జీ | 27 |
| 10. | సేవాగ్రాంలో రాఘవన్ అనుభవాలు | 29 |
| 11. | గాంధీజీచే డాక్టర్ అనిపిలిపించుకొన్న ప్రభాకర్‌జీ | 31 |
| 12. | క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రభాకర్‌జీ | 32 |
| 13. | తెనాలిలో కంటివైద్యం | 34 |
| 14. | కస్తూరిబా ఆస్పత్రిలో | 36 |
| 15. | కుష్ఠు రోగుల సేవలో | 38 |
| 16. | నేరస్థుణ్ని సంస్కరించే వినూత్న విధానం | 41 |

| | | |
|---|---|---|
| 17. | వర్ణాంతర వివాహాలు | 43 |
| 18. | భూదానోద్యమం | 44 |
| 19. | గ్రామదానోద్యమం | 47 |
| 20. | ప్రకృతి వైద్యం – ప్రభాకర్‌జీ | 48 |
| 21. | ఉత్తర దక్షిణ భారత వారధి | 50 |
| 22. | ప్రభాకర్‌జీ హాస్యోక్తులు | 52 |
| 23. | దివిసీమ మహాప్రళయం | 54 |
| 24. | గాంధీ గ్రామం | 58 |
| 25. | మండలి కుటుంబం | 59 |
| 26. | ప్రభాకర్‌జీ అస్వస్థత | 61 |
| 27. | ప్రభాకర్‌జీ అంతిమ యాత్ర | 62 |

# అనంతపురం విశిష్టత

నవ్యాంధ్ర జిల్లాల్లో అక్షర క్రమంలోనేగాక అన్ని రంగాలలో అనంతపురం అగ్రగామి ''అచట పుట్టిన చిగురుకొమ్మైన చేవ'' అన్న చందాన ఇక్కడి ప్రముఖులెందరో ఉన్నత స్థానాలనధిరోహించారు.

ఆధ్యాత్మిక రంగంలో పుట్టపర్తిలో సత్యసాయి అవతరించడంతో అనంతపురం పేరు విశ్వవ్యాప్తి గావించింది. మైసూరు దత్తపీఠాధిపతి శ్రీ సచ్చిదానంద గణపతి స్వామి జన్మస్థలం బొమ్మేపర్తి. విశ్వవిఖ్యాత నటులు బళ్లారి రాఘవ పుట్టింది తాడిపత్రిలో.

రాజకీయ రంగంలో రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఒకే ఒక వ్యక్తి శ్రీ నీలం సంజీవరెడ్డి. ఆయన విద్యా గురువు పాత్రికేయబృహస్పతి పప్పూరు రామాచార్యులు కాగా రాజకీయ గురువు రాయలసీమ భీష్ముడు కల్లూరు సుబ్బారావుగార్లు అనంతపురం జిల్లావారే!

అనంతపురం స్థిరనివాసం చేసికున్న చిలుకూరు నారాయణరావు రాయలసీమ సాహితీ వికాసానికి గావించిన సేవ నిరుపమానం. ప్రముఖ సాహితీ విమర్శకులు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, సర్దేశాయి తిరుమల రావుగార్లు ఇచటివారే!

'సరస్వతీపుత్ర' పుట్టపర్తి నారాయణాచార్యులు పాత్రికేయ శిఖరాలు విద్వాన్ విశ్వం, తిరుమల రామచంద్ర గార్లు అనంతపురం వాసులే!

నాలుగు తరాలుగా సాహితీ కళారంగాలకు పోషకులైన రొద్దం సంస్థానానికి ఈ తరం వారసుడు రొద్దం ప్రభాకరరావు గారు ధార్మిక, సాంఘిక సేవా కార్యక్రమాల్లో మేరు శిఖరం.

ఈ కోవలోని వాడే మట్టిలో పుట్టిన మాణిక్యం ప్రభాకర్‌జీ ! వామనుడుగా అవతరించి ఇంతింతై నభో భాగాన్ని ఆక్రమించిన ప్రభాకర్‌జీ జీవితం ఆసక్తిదాయకం. అవశ్యపఠనీయం.